ఓవర్ హెడ్ వాటర్‌ట్యాంక్ కూల్చివేత

● మధ్యలోనే నిలిచిన పనులు

వెంగళరావునగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ కాలనీలో శిథిలావస్థకు చేరిన ఓవర్ హెడ్ వాటర్‌ట్యాంక్ కూల్చివేత పనులు ముందుకు సాగడం లేదు. గత నెలలో కూల్చివేద్దామని అన్ని సిద్ధం చేసినా భారీ వర్షాలు, గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పనులు నిలిచిపోయాయి. హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు తన సిబ్బందితో కలిసి అక్కడికి వచ్చారు. భారీ ఎక్స్‌కవేటర్, క్రేన్ సహాయంతో ఓవర్ హెడ్ ట్యాంక్ కూల్చివేతకు సిద్ధమయ్యారు విద్యుత్ శాఖ సిబ్బంది కూడా వచ్చి విద్యుత్ సరఫరాను కొంతసేపు నిలిపివేశారు. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో వర్షం కురవడంతోపాటు వెలుతురు సరిగ్గా లేని కారణంగా కూల్చివేత పనులు నిలిచిపోయాయి.

50 సంవత్సరాల క్రితం కాలనీ అవసరాల కోసం ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను నిర్మించినప్పటికీ కాలక్రమంలో దాదాపు పాతికేళ్ల నిరుపయోగంగా మారింది. ట్యాంక్ పిల్లర్లు పూర్తిగా పాడైపోయి, ఐరన్ ఊచలు బయటకు వచ్చాయి. ఒకవైపునకు కొద్దిగా ఒరిగి పోయింది. దాంతో ఎప్పుడు కూలుతుందో తెలియక ప్రజలు ప్రతీ రోజు భయాందోళనకు గురయ్యారు. గతంలో వివిధ విభాగాల అధికారులకు, ప్రజాప్రతినిధులకు స్థానికులు వినతిపత్రం ఇచ్చారు. హైడ్రా కమిషనర్‌కు కాలనీ సంక్షేమ సమితి ప్రతినిధులు, కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ట్యాంక్‌ను కూల్చివేయాలని కోరారు. పలుమార్లు 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు కూడా వచ్చాయి. ఎట్టకేలకు కూల్చివేత పనులు ప్రారంభమైనా వాతావరణం అనుకూలించక కూల్చివేయలేకపోతున్నారు. పిల్లర్లకు రంధ్రాలు చేసి గృహ సముదాయాలకు నష్టం జరగకుండా కూల్చివేతకు తీవ్రంగా ప్రయత్నించారు. ఒక్కసారిగా కురిసిన వాన, చీకటి కారణంగా పనులు మధ్యలోనే నిలిపివేశారు. పక్కనే రేకుల ఇళ్లలో నివాసం ఉంటున్న వారిని అప్రమత్తం చేసి, ఇంట్లో నుంచి బయటకు పంపించారు. ట్యాంక్ పూర్తిగా కూల్చివేసిన తర్వాతనే వారిని తిరిగి రమ్మని చెప్పారు. శుక్రవారం ఉదయం ట్యాంక్ కూల్చివేత పనులు పూర్తి చేస్తామని ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు తెలిపారు. కాలనీ అవసరాల కోసం వాటర్ ట్యాంక్ స్థలాన్ని కాలనీకి అప్పగించాలని కాలనీ అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు అధికారులను కోరారు.



ఓవర్ హెడ్ వాటర్‌ట్యాంక్‌ను కూల్చివేయిస్తున్న హైడ్రా సిబ్బంది



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సంగీతాశ్రీనివాస్‌యాదవ్

దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తాం

● కార్పొరేటర్ వనం సంగీతాశ్రీనివాస్‌యాదవ్

బంజారాహిల్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): దశల వారీగా సమస్యలను పరిష్కరించనున్నట్టు సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతాశ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం ఎల్లారెడ్డిగూడ ఆర్‌బీఐ క్వార్టర్స్ వద్ద సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లారెడ్డిగూడలో గడిచిన ఆరు నెలల కాలంలో సుమారు నాలుగు కోట్ల నిధులతో అభివృద్ధి పనులు నిర్వహించినట్టు చెప్పారు. మరికొన్ని నిధులతో ప్రతిపాదనలు చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి, డీఈ చైతన్య

రహదారి పనుల్లో నాణ్యత పాటించాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రహదారి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి సూచించారు. ఖైరతాబాద్ ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్‌లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను డీఈ చైతన్యతో కలిసి ఆమె గురువారం పరిశీలించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, కాలనీవాసులు ఆమె వెంట ఉన్నారు.



బ్యాటరీ వాహనాన్ని అందజేసిన కాకి మాధవరావు

నిమ్స్‌కు బ్యాటరీ వాహనం అందజేత

హైటెక్‌సిటీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నిమ్స్‌కు వచ్చే రోగుల సౌకర్యార్థం దాత నుంచి బ్యాటరీ వాహనం సమకూరింది. కాకి సుధీర్ స్మారకార్థం ఆయన తండ్రి రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ కాకి మాధవరావు గురువారం నిమ్స్ డైరెక్టర్ బీరప్పకు వాహనం అందజేశారు. కార్యక్రమంలో నిమ్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఏకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఎన్ నగర్, వీడియో గల్లీ, యాదగిరి నగర్ బస్తీ దవాఖానలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మనోజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

56 బైక్‌లు, రెండు ఆటోలు సీజ్

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ జానకమ్మ తోట ప్రాంతంలో అడిషనల్ డీసీపీ గోవర్ధన్‌తో కలిసి డీసీపీ విజయ్ కుమార్ గురువారం వాహనాలు తనిఖీ చేశారు. నంబర్ ప్లేట్ సక్రమంగా లేని 56 ద్విచక్ర వాహనాలను, పత్రాలు లేని రెండు ఆటోలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఏసీపీ మురళీకృష్ణ, సీఐ హెచ్.ప్రభాకర్, ఎస్ఐలు సాయికుమార్, శివశంకర్, రామచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

15, 16, 17వ తేదీల్లో తెలంగాణ జాతీయ బహుభాషా నాటకోత్సవాలు

పంజాగుట్ట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, డైస్ ఆర్ట్ ఫిలిమ్స్ సహకారంతో ప్రతిష్ఠాత్మక కోహినూర్ థియేటర్ కార్నివల్ తెలంగాణ జాతీయ బహుభాషా నాటకోత్సవాలను ఈనెల 15, 16, 17వ తేదీల్లో నగరంలో నిర్వహిస్తున్నట్లు క్రియేటివ్ థియేటర్ వ్యవస్థాపకులు అజయ్ మంకెనపల్లి తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో డైస్ ఆర్ట్ ఫిలిమ్స్ వ్యవస్థాపకుడు హర్ష, రామ్ హోలగుండి, ప్రణయ్ వంగరి, పావని, శరత్, ఖాజా అఫ్రిది, కిరీటి, దేవిక, అన్విక, తదితరులతో కలిసి పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. రవీంద్రభారతి, బంజారాహిల్స్‌లోని ఒబ్రెన్ కేఫ్‌లలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ మహోత్సవంలో సినీ, రాజకీయ ప్రముఖులు, యూనివర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలు కూడా భాగస్వామ్యం కానున్నాయని పేర్కొన్నారు. వివరాలకు 9502612554, 8179646972లో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో చిన్న, అనిల్, ప్రణయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



గణేశ్ నవరాత్రుల విజయవంతానికి కృషి చేసిన మున్సిపల్ సిబ్బందిని ఎన్‌ఎస్ఎస్ గ్రౌండ్‌లో సత్కరించి, చీరలు, ప్రసాదం, రుద్రాక్షలు అందజేస్తున్న ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బాక్సర్ అశోక్, మహేందర్‌బాబు, నాగేష్, మహేష్ యాదవ్, వంశీకృష్ణ, రాహుల్, రామ్మోహన్, తదితరులు
● బంజారాహిల్స్/పంజాగుట్ట, ఆంధ్రజ్యోతి

జూబ్లీహిల్స్‌లో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తాం : తుమ్మల

వెంగళరావునగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం వెంగళరావునగర్ డివిజన్‌లో రూ.5.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వ హయాంలో పెండింగ్ పనులు అంటూ ఉండవని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, అన్వేష్‌రెడ్డి, ఓబెదుల్లా కొత్వాల్, కార్పొరేటర్లు దేదీప్య, సీఎన్ రెడ్డి, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, కాలనీ అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు, కోడె సాంబశివరావు, కోటేశ్వరరావు, హనుమంతరావు యాదవ్, సురేఖ, జీహెచ్ఎంసీ జెడ్‌సీ హేమంత్, డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల

చేతివృత్తిదారులకు బ్యాంక్‌లు రుణాలు ఇవ్వాలి

● బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

బంజారాహిల్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పేదలు, చిన్న వ్యాపారులతో పాటు చేతివృత్తిదారులకు బ్యాంక్‌లు రుణాలు ఇవ్వాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. అమీర్‌పేటలో ఔత్సాహిక వ్యాపారవేత్తలు పిట్టల కిరణ్, బొమ్మ శరత్‌గౌడ్ స్థాపించిన క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ కార్యాలయాన్ని గురువారం ఆయన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ విద్యా, వ్యవసాయ రుణాలతో పాటు చేతివృత్తిదారులకు, చిన్న వ్యాపారులకు, మహిళలకు ఎక్కువగా రుణాలు ఇవ్వడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.



క్రెడినోవా ఫిన్‌టెక్ సంస్థను ప్రారంభిస్తున్న ఈటల, హరీష్

బస్తీవాసులు సహకరిస్తే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

● ఎమ్మెల్యే దానం నాగేందర్



గురుబ్రహ్మనగర్ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, తహసీల్దార్ అనితారెడ్డి

బంజారాహిల్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గిరిజన బస్తీలకు చెందిన వారు సహకరిస్తేనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సాధ్యమవుతుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. రోడ్డు విషయంలో మూర్ఖంగా వ్యవహరిస్తే ప్రభుత్వ సహకారం ఉండదని స్పష్టం చేశారు. నందగిరిహిల్స్ గురుబ్రహ్మనగర్ వాసులకు ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీ నిర్మాణం కోసం ఎంపిక చేసిన విషయం విధితమే. కాగా, బస్తీ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్.46 వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం జరిగితే ఇళ్ల నిర్మాణం సజావుగా సాగుతుందని జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం తెలిపింది. ఈ రోడ్డు వేసేందుకు బస్తీలో 15 గుడిసెలు అడ్డుగా ఉన్నాయి. వీటిని తొలగించేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకుంటున్నారు. విషయం తెలియడంతో గురువారం ఎమ్మెల్యే దానం తహసీల్దార్ అనితారెడ్డితో కలిసి బస్తీలో పర్యటించారు. బస్తీవాసులతో మాట్లాడారు. రోడ్డు నిర్మాణం కోసం సహకరించాలని సూచించారు. నిర్మాణానికి అడ్డుగా ఉన్న గుడిసెవాసులకు బస్తీలో మరోచోట స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో రెవెన్యూ అధికారులు రోడ్డు కోసం మార్కింగ్ చేస్తారని ఆ వెంటనే గుడిసెలను ఖాళీ చేయాలని చెప్పారు. లేదంటే రోడ్డుకు అడ్డుతలుగుతున్నారని హైడ్రా రంగంలోకి దిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు, గురుబ్రహ్మనగర్ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

వెంకటేశ్వరనగర్‌కాలనీ, జూబ్లీహిల్స్, సోమాజిగూడ డివిజన్‌లకు చెందిన పలువురికి షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే దానం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీతాయాదవ్, మాజీ కార్పొరేటర్ బి.భారతీనాయక్, రాములు చౌహాన్ పాల్గొన్నారు.

మహిళా భవన్ ప్రారంభానికి ఏర్పాట్లు

● అధికారులకు మేయర్ ఆదేశం



మహిళా భవన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మహిళా భవన్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12 ఎన్‌బీటీనగర్‌లో మహిళా భవన్ పనులను జోనల్ కమిషనర్ అనురాగ్ శర్మతో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. మహిళ భవన్, ఫంక్షన్ హాల్, రోడ్డు పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అంతకు ముందు మేయర్ బంజారాహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో 17 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఐదుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

బస్తీల్లో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విరాట్‌నగర్ కాలనీ, బసవతారక నగర్ బస్తీల్లో ముంపు సమస్యను త్వరలో పరిష్కరిస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం విరాట్ నగర్ కాలనీలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాలు కురిసిన సమయంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదతో విరాట్‌నగర్ కాలనీ, బసవతారక నగర్‌లు ముంపునకు గురవుతున్నాయన్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్, బాక్స్ డ్రెయిన్ నిర్మిస్తున్నామన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, కార్పొరేటర్ ఫరాజ్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఈఈ విజయ్ ఉన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

● ఎమ్మెల్యే కృష్ణారావు

బేగంపేట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేస్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం రామానంద స్మారక సంస్థలో బేగంపేట డివిజన్ మాతాజీ నగర్‌లో వంద మంది మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో పాలుపంచుకున్న ఖార్డ్ సంస్థ అధినేత సుమన్‌మంజులత దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గంలో మహిళలకు శిక్షణ ఇప్పించి సొంత నిధులతో కుట్టుమిషన్లు అందిస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి, సురేష్ యాదవ్, నరేష్, సునీత, గంగారం పాల్గొన్నారు.



కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు



సంతోష్‌కుమార్‌ను అభినందిస్తున్న యూనియన్ సభ్యులు

టీజీఎస్‌పీడీసీఎల్ 1104 యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక

బంజారాహిల్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ 1104 యూనియన్ బంజారాహిల్స్ సర్కిల్ అధ్యక్షుడిగా సంతోష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బంజారాహిల్స్‌లో గురువారం రాష్ట్ర అధ్యక్షుడు వేమునూరి వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి సాయిబాబా అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. యూనియన్ కార్యదర్శిగా సర్వేశర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి, అదనపు కార్యదర్శిగా మురళీమోహన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో డిస్కమ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకన్న, అదనపు కార్యదర్శి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

హరిజనవాడలో మ్యాన్‌హోళ్లు క్లీన్

హైటెక్ సిటీ, సెప్టెంబరు 11 (ఆంధ్ర జ్యోతి): మాదాపూర్ 'హరిజనవాడలో మురుగు పరుగు' అనే శీర్షికన గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించారు. హరిజన బస్తీ గల్లీ రహదారిలోని మ్యాన్‌హోళ్లను వాహనం ద్వారా సిబ్బందితో క్లీన్ చేయించారు. దీంతో ఆ రహదారిలో వెళ్లే వాహనదారులు, పాదాచారులకు ఇబ్బందులు తప్పాయి.



మ్యాన్‌హోల్‌ను క్లీన్ చేస్తున్న దృశ్యం

మురుగు.. పరుగు

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కృష్ణానగర్, వెంకటగిరి రహదారుల్లో మురుగు ప్రవహిస్తోంది. డ్రైనేజీలు పొంగుతున్నాయి. దీంతో భరించలేని దుర్వాసన వస్తుండడంతో నివాసితులతోపాటు వాహనదారులు, పాదాచారులు ఇబ్బంది పడుతున్నారు. ఫొటోలు, వీడియో తీసి పంపించినా జీహెచ్‌ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రహదారులపై మురుగు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



కృష్ణానగర్ రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

వక్ఫ్ భూములను పరిరక్షించాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వక్ఫ్ భూములను పరిరక్షించాలని, సమర్థుడైన అధికారిని సీఈవోగా నియమించాలని వక్తలు డిమాండ్ చేశారు. సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్నా సార్వత్ అధ్యక్షతన గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ వక్ఫ్ సమస్యలు' అనే అంశంపై సమావేశం జరిగింది. మూవ్‌మెంట్ ఫర్ పీస్, జస్టిస్ సంస్థ అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ అజీజ్, ఓట్ నీడ్ గ్యారెంటీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు సాగరా బేగం, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, నయీముల్లా షరీఫ్, ముబషీర్, బాషా, సయ్యద్ ముక్తార్ హుస్సేన్ తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో 33 వేల ఆస్తులు ఉన్నాయని, 77 వేల ఎకరాలకు పైగా వక్ఫ్ భూములు ఉండగా, అందులో 57 వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని ఆరోపించారు.

PUBLIC NOTICE

This is to notify the general public that My Client, Mr. Rajinikanth G, stands aggrieved of the disingenuous and unauthorized actions of a public charitable trust namely 'Bhagwan Sri Balasaibaba Central (Trust') **(Trust)** with respect to land in respect to Sy.no.104, 105, 106, 107 and 108 of Kondapur Village, Serilingampally Mandal, Rangareddy District. Trust failed to pay the sale consideration to the IGPA holder/Vendor of the Trust, Mr. Thimmayya after purchasing the entire land admea- suring Ac. 85-32 Gts in **Sy.no. 104, 105, 106, 107 and 108** of Kondapur Village and executed a mortgage deed dated 04.03.1998 in his favour by depositing the original title deeds of Ac. 60-06 Gts in **Sy.no. 104, 105, 106, 107** and **entire 108** of Kondapur Village.

However, Trust failed to honor the terms of the Mortgage Deed, aggrieved by the same Mr. Late Thimmayya filed a suit for foreclosure of Mortgage deed dated 04.03.1998, inclusive of the relief of recovery of possession of suit schedule lands admeasuring Ac.60.06 Guntas in **Sy.Nos. 104/1/A, 104/2/A, 104/1/B, 104/1/C, 104/1/D, 106/A, 106/B, 106/C, 106/D, 107/A, 107/B, 107/C, 108/B, 108/C, 108/D, 108/E** at Kondapur Village, bearing O.S. No. 845 of 2010, and the same is pending before the Hon'ble VI ADJ, R.R District, Kukatpally. The said case is pending adjudication.

Without honoring the terms of the Mortgage deed dated 04.03.1998 and while **My Client is holding original title deeds of Sy.no. 104 to 108 of Kondapur,** in the year 2000, Trust executed an AGPA's for Ac.43-00 Gts in favour of **M/s. Bhupathi Associates** and various third party rights on the property and further on representation made by M/s. Bhupathi Associates, Prl.Sec, Revenue Department has issued GO.MS No. 45, dated 06.05.2023 in their favour replacing the name of Trust. Thereafter, in the year 2023, while status quo orders are pending, Trust executed 2 Irrevocable General power of Attorney bearing no. 18158 of 2023 with respect to Ac. 15-29 Gts in **Sy.no. 105 to 108** and Irrevocable General power of Attorney bearing no. 894/B-IV/2023, dated 13.10.2023 for land admeasuring Ac.57-32 Gts in **Sy.no. 105 to 108** of Kondapur in favour of **Phoenix Living Spaces Pvt Ltd.** My Client filed writ petitions challenging the same before the Hon'ble High Court of Telangana bearing W.P. No. 3384 of 2024 and W.P.No. 3695 of 2024 along with various connected writ petitions and status quo orders in multiple writ petitions being pending.

My Client reliably learnt that **Trust** and other third party agreement holders in collusion with each other are engaging and entering into agreements with third parties while the claim of M/s. Bhupathi Associates and Phoenix Living Spaces Pvt Ltd are under challenge in **W.P. No. 3384 of 2024** and **W.P.No. 3695 of 2024** along with multiple connected writ petitions challenging the validity of GOMS No. 45 and IGPA's issued in favour of **Phoenix Living Spaces Pvt Ltd and STATUS QUO ORDERS being pending,** therefore, My Client, hereby cautions and warns all prospective purchasers, developers, customers, dealers, etc., not to deal with **Trust, M/s. Bhupathi Associates** and **others** in respect to **Sy.no. 104, 105, 106, 107 & 108** of Kondapur Village.

Despite this public notice if any person(s) enters into any agreement or arrangement of any kind shall be entirely at their sole risk as to cost and consequences arising therefrom and My Client reserves the right to initiate appropriate legal proceedings against such prospective purchasers etc.

Sd/- Lakshmi Aiswarya, Advocate Ph: +91 9177514671
Plot No.99, Sri Vigneshawara Colony, Gandhamguda,
K.K.Nagar Phase-2, Hyd-091, Email: aiswarya20519@gmail.com



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే

ఉచిత వైద్య శిబిరం

తిరుమలగిరి సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వాహణలో ఉన్న పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే అన్నారు. నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు సిటీ న్యూరో హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో రక్తపోటు, బరువు తనిఖీ, ఈసీజీ, ఆర్‌బీఎస్, సీరం క్రియాటినిన్, హిమోగ్లోబిన్, ప్లేట్లెస్స్ కౌంట్, టోటల్ డబ్ల్యూబీసీ కౌంట్ వంటి పలు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 250-300 మంది పోలీసు సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. ఏసీపీ శంకర్ రాజు కూడా పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కష్టపడే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్య సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అందువల్ల ఏటా కనీసం ఒకసారి సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని వైద్యులు తెలిపారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఛత్తీస్‌గఢ్ రైతులు

నష్ట పరిహారం చెల్లించాలి

- కావేరీ సీడ్స్ కార్యాలయం వద్ద రైతుల నిరసన

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కావేరీ సీడ్స్ వేసి పంట నష్టపోయిన తమకు నష్టపరిహారం చెల్లించాలని కావేరీ సీడ్స్ కార్యాలయం వద్ద ఛత్తీస్‌గఢ్ రైతుల నిరసన వ్యక్తం చేశారు. గురువారం సికింద్రాబాద్ సీటీఓ చౌరస్తా సమీపాన గల కావేరీ సీడ్స్ కార్పొరేట్ కార్యాలయం వద్ద తాము కావేరీ సీడ్స్ వేసి ఆరు నెలలు కష్టపడి పత్తిపంటను పండిస్తే ఇటీవల కురిసిన వర్షాలకు పంట మొత్తం నష్టపోయామని, తమను ఆర్థికంగా ఆదుకోవాలని తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గతంలో కావేరీ సీడ్స్ యాజమాన్యాన్ని సంప్రదిస్తే తమను ఆదుకుంటామని ఎకరాకు రూ.12వేలు మాత్రమే ఇచ్చారని, పంట మొత్తం నష్టపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందువల్ల ఎకరాకు రూ.50 వేలు చెల్లించి తమ నష్టాన్ని పూడ్చాలని వారు తమ బాధను వెళ్లగక్కారు. అనంతరం వారు కావేరీ సీడ్స్ యాజమాన్యంతో చర్చించిన మీదట త్వరలో ఈ సమస్యకు పరిష్కారిస్తామని వారు హామీ ఇచ్చారని రైతులు తెలిపారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన నాయకులు

అడ్డగుట్ట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆదేశాల మేరకు గురువారం తుకారాంగేట్ నందనార్‌నగర్ కాలనీలో (గణపతి ఆలయం) సమీపంలో జరుగుతున్న సీసీ రోడ్డు మరమ్మతు పనులను బీఆర్ఎ్‌లింగాని శ్రీనివాస్‌తో పాటు నేతలు పరిశీలించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు సహకారంతో డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ తివారి, సూపర్‌వైజర్ సలీం, బీఆర్ఎస్ నాయకులు సురేష్, సమ్మయ్య, మోహన్, శ్రీనివాస్, బాస్కర్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'బ్లాక్ మెయిలర్ల నుంచి కాపాడండి'



విలేకరులతో మాట్లాడుతున్న రాజు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): బ్లాక్ మెయిలర్ల నుంచి తనను, తన భార్యను కాపాడాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గొల్లపల్లి రాజు విజ్ఞప్తి చేశారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడారు. దళిత సామాజిక వర్గం నుంచి వచ్చి ఎంతో కష్టపడి తాను ఇటీవల గ్రూప్ 4 పరీక్షలో ఉద్యోగం సాధించానని, దీనిని ఓర్చుకోలేని నిఖిత, అనిత అనే అమ్మాయిలతో కలిసి సొంపంగి అఖిల్ తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టించి, కొన్ని వీడియోలు చేసి తనను రూ.రెండు లక్షలు డిమాండ్ చేశారని చెప్పారు. అంతే కాకుండా అఖిల్ తన భార్యకు అసభ్యకరంగా వాట్సప్ మెసేజ్‌లు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, దీనిపై ఇప్పటికే ఓయూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని చెప్పారు. అఖిల్, నిఖిత, అనితలతో తనకు, తన భార్యకు ప్రాణహాని ఉందని, తమను రక్షించాలని ఆయన పోలీసులను వేడుకున్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 విషయంలో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, విద్యార్థి నేత వలిగొండ నరసింహ నిరుద్యోగులను కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో టీజీపీఎస్సీ గ్రూప్- 1, 2 వంటి ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, ఆ పార్టీ నేతలు మరెన్నో ఉద్యోగాలను కోట్ల రూపాయలకు బహిరంగ మార్కెట్‌లో అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. గ్రూప్-1 మెయిన్స్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ నేతలు నిరసనలు తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో టీజీపీఎస్సీపై జరిగిన అక్రమాలను విద్యార్థి, నిరుద్యోగులు ఇంకా మర్చిపోలేదన్నారు. హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు ఎటువంటి అన్యాయం జరగకుండ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

చెరువుకు పునర్ వైభవం వచ్చేనా?

- దుర్గంధంగా తిరుమలగిరి చెరువు
- ఇబ్బందుల్లో స్థానికులు



తిరుమలగిరి చెరువు

తిరుమలగిరి సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు పాల లాంటి మంచినీరుతో కలిగి గలగల లాడిన తిరుమలగిరి చెరువు ప్రస్తుతం మురికికూపంగా మారింది. సాయంత్రం అయితే చాలు దుర్గంధం వెదజల్లడంతో దోమలు వృద్ధి చెంది స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొద్ది నెలల క్రితం మురుగు చెరువులోకి చేరకుండా రింగ్ సీవర్ నిర్మించినప్పటికీ కొంత మురుగు చెరువులోకి ప్రవహిస్తూనే ఉంది. దీంతో స్థానికవాసులు దుర్గంధం వెదజల్లడంతో సాయంత్రం పూట తలుపులు, కిటికీలు తెరవడానికి భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్య నుంచి తమను రక్షించాలంటూ ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధులు అధికారులకు మొరపెట్టుకుంటే స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు కొంతమేర రింగ్ సీవర్ పనులను ప్రారంభించి పూర్తి చేశారు. అయినా కొన్ని పరిసర ప్రాంతాల నుంచి చెరువులోకి మురుగు ప్రవహించడంతో స్థానికంగా ఇంకా దుర్గంధం వెదజల్లుతూనే ఉంది.

చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, మొక్కలను ఏర్పాటు చేయడానికి గతంలో హెచ్ఎండీఏ అధికారులు చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అయితే ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కంటోన్మెంట్ బోర్డు అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ హెచ్ఎండీఏ అధికారులకు సమర్పించినా పనులు ఎందుకు సాగడం లేదని కాలనీ వాసులు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ప్రక్షాళన పనులు చేపట్టాలి



ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించింది. చెరువులోకి మురుగునీరు చేరకుండా అధికారులు చేపట్టిన ప్రాజెక్టు పూర్తికావడం సంతోషం. ఇప్పటికి కూడా ఫుట్‌బాల్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల నుంచి మురుగు చెరువులోకి వచ్చే ప్రమాదం ఉంది. వాటిని కూడా అరికడితే బాగుంటుంది. తొందరగా చెరువు ప్రక్షాళన పనులు చేపట్టాలి.

- సతీష్ (మలాని కాలని)

చెరువు బ్యూటిఫికేషన్ తొందరగా చేపట్టాలి



వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి చెరువు చుట్టూ సుందరీకరణ పనులు చేపట్టి మహిళలు, వృద్ధులు వాకింగ్ చేసుకోవడానికి వీలుగా ట్రాక్‌ను ఏర్పాటు చేసి, చుట్టూ చెట్లను నాటాలి. ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేయాలి. ఆరోగ్యమైన సమాజానికి నిర్మించడానికి అధికారులు కృషి చేయాలి.

- దర్జీ రాకేష్ (మలాని కాలని)

సమస్యల పరిష్కారానికి శ్రీకారం : ఎమ్మెల్యే శ్రీగణేష్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పొరేటర్ కొంతం దీపిక

మారేడుపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టినట్టు కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. గురువారం మోండా డివిజన్ వెస్ట్ మారేడుపల్లి ఎల్ శంకర్‌నగర్‌లో రూ.40 లక్షల 50 వేలతో స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు నిర్మాణం, మారేడుపల్లి శ్మశాన వాటికలో రూ.8 లక్షల 50 వేలతో ఏర్పాటు చేయనున్న ఫెన్సింగ్ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పదేళ్లుగా కాలనీలు, బస్తీల సమస్యలను పట్టించుకోకపోవడంతో సమస్యలు పేరుకుపోయాయని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పార్టీల కతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించడంతో కాలనీ, బస్తీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సి.సంతోష్ యాదవ్, అరవింద్, నందికంటి రవి, ధనలక్ష్మీ, వరలక్ష్మీ, శేఖర్, బాబూరావు, జగ్గ మహేష్ స్థానిక కాలనీ, బస్తీలవాసులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి కృషిచేస్తా

తిరుమలగిరి సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కాలనీలను అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తున్నానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. గురువారం వార్డు 7 పరిధిలోని ఐఏబీ కాలనీ, రవి కాలనీ, బంజారా కాలనీ వాసులతో కలిసి అన్ని కాలనీలను కలియతిరిగిన ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ మీ సమస్యలను పరిష్కారం చేసే బాధ్యత నేను తీసుకుంటానని కాలనీల వాసులు కూడా కలిసి కట్టుగా తమకేం కావాలో చర్చించుకుని నా దృష్టికి తీసుకువస్తే కంటోన్మెంట్ బోర్డు సీఈఓను కాలనీలకు పిలిపించి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కాలనీలో పరిశీలనలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నాగినేని సరిత, కాలనీ వాసులు నాగేందర్, భూపతి రావు, జయశంకర్, ప్రసాద్, రాణి, ప్రీతి, క్రిష్ణ, మల్లిఖార్జున్, కేశవ కుమార్‌లు పాల్గొన్నారు.

'గాంధీ'లో రోగులు ఇబ్బంది పడకుండా చర్యలు

సూపరింటెండెంట్ డాక్టర్ వాణి



ఎక్స్‌రే మిషనును ప్రారంభించిన సూపరింటెండెంట్ డాక్టర్ వాణి

అడ్డగుట్ట, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రికి వచ్చే రోగులు ఎలాంటి ఇబ్బదులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వాణి తెలిపారు. ఆస్పత్రిలోని ఓపీ విభాగంలో సెంట్రల్ ల్యాబ్ ఎదురుగా ఏర్పాటు చేసిన కొత్త ఎక్స్‌రే మిషనును మాజీ సూపరింటెండెంట్ రాజకుమారితో కలిసి వాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు ఒకే ఒక ఎక్స్‌రే మిషన్ ఉండడం వల్ల రోగులు ఇబ్బందులు పడేవారని, ఇకనుంచి ఆ పరిస్థితి ఉండదని అన్నారు. కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి ఆర్ఎంఓ-1 డాక్టర్ శేషాద్రి, రేడియాలజీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ రాజేశ్వరితో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

మూడు గంటల పాటు ఆస్పత్రిలో..

గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి గురువారం ఉదయం దాదాపు మూడు గంటల పాటు ఆస్పత్రి ఓపీ ఇతర విభాగాల్లో తనిఖీలు నిర్వహించారు. దాచిపెట్టిన ఐరన్ చైర్‌లను బయటికి తీయించి క్యూలో ఉన్న రోగులు కూర్చునేలా ఏర్పాటు చేయించారు. సెంట్రల్ ల్యాబ్‌లో రక్త పరిక్షలపై ఆరా తీశారు. ఓపీ విభాగంలో ఉదయం 8 గంటలకే వైద్యులు రావాలని ఆదేశించారు. మధ్యాహ్నం 1.30 గంటల వరకు వైద్యులు ఆయా విభాగాల్లోనే వైద్య సేవలందించాలని సూచించారు. కొన్ని ముఖ్యమైన వార్డుల్లో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రోగులకు అందుబాటులో ఉండాలని ఆమె దేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ-1 డాక్టర్ శేషాద్రి, ఇతర విభాగాల వైద్యులు, ఆడ్మినిస్ట్రేషన్ అధికారులు ఉన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా వైద్య సేవలందించాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలందించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య దృష్ట్యా ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బయోమెడికల్ వేస్ట్ నిర్వహణకు బిల్లుల చెల్లింపులు, బోర్‌వెల్ మరమ్మతులు, నీటి సదుపాయాల మెరుగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇటీవల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆస్పత్రిని సందర్శించి మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. గత సమావేశంలో అమలైన అభివృద్ధి పనులను సమీక్షించుకుని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. లయన్స్ క్లబ్ లాంటివారి సహకారం తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. డీఎంహెచ్ఓ డా.గీత, ఆర్డీఓ శ్యాంప్రకాష్, జీహెచ్ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, సీహెచ్‌సీ మల్కాజిగిరి ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.సునీత పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు అందని ఆహ్వానం..

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు వివిద శాఖల అధికారులు హాజరైనప్పటికి స్థానిక కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్‌కు ఆహ్వానం అందలేదు. దీన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.



కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి : ఎమ్మెల్యే

బేగంపేట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేస్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం రామానంద స్మారక సంస్థలో బేగంపేట డివిజన్ మాతాజీ నగర్‌లో వంద మంది మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో పాలుపంచుకున్న ఖార్డ్ సంస్థ అధినేత సుమన్‌మంజులత దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గంలో మహిళలకు శిక్షణ ఇప్పించి సొంత నిధులతో కుట్టుమిషన్లు అందిస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి, సురేష్ యాదవ్, నరేష్, సునీత, గంగారం పాల్గొన్నారు.



ముషీరాబాద్ సీఐ రాంబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేగోపాల్

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

ముషీరాబాద్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను, నిరుద్యోగులను, బీఆర్ఎస్ నేతలను వెంటనే విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం గ్రూప్-1, జాబ్ క్యాలెండర్‌పై విద్యార్థులు, నిరుద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, నిరుద్యోగులను అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ యువనాయకుడు ముఠా జైసింహ, నాయకులతో కలిసి అరెస్టైయిన నేతలను పరామర్శించారు. వారిని వెంటనే విడుదల చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అవకతవలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రూప్-1 పరీక్షలు మళ్లీ నిర్వహించి, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, పార్టీ సీనియర్ నాయకులు డి.శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, వల్లాల శ్యామ్‌యాదవ్, పార్టీ నాయకులు పూసగోరక్‌నాథ్, శ్రీకాంత్‌యాదవ్, రాజేందర్ పాల్గొన్నారు.



భోలక్‌పూర్‌లో వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ముషీరాబాద్ టీబీ యూనిట్ సూపర్‌వైజర్ శాంతి

టీబీ రహిత సమాజ స్థాపనకు కృషిచేయాలి

ముషీరాబాద్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): టీబీ రహిత సమాజస్థాపనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషిచేయాలని ముషీరాబాద్ టీబీ యూనిట్ సూపర్‌వైజర్ శాంతి అన్నారు. టీబీ ముక్త భారత్ అభియాన్ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం భోలక్‌పూర్ బడీ మసీదు వద్ద బైబిల్‌హౌస్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ నిర్ధారణ పరీక్షలు, వ్యాధిపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ పీహెచ్ఎన్ వనిత, ఏఎన్ఎం లక్ష్మీబాయి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వసూలు రాజాల నిగ్గు తేల్చండి

- పోలీసులకు కంటోన్మెంట్ అధికారుల ఫిర్యాదు
- చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టేషన్‌ను ఆనుకుని ఉన్న కంటోన్మెంట్(సీ) స్థలంలో చాలా ఏళ్లుగా అక్రమంగా షెడ్లు నిర్మించుకుని వ్యాపారం చేస్తున్న వారిపై బుధవారం కంటోన్మెంట్ అధికారులు కొరడా ఝుళిపించిన సంగతి విదితమే. అక్రమంగా నిర్మించిన షెడ్లను నేలమట్టం చేసి, కంటోన్మెంట్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కాగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు చెందిన ఈ ఖాళీ స్థలంలో చాలా ఏళ్లుగా 16మంది షెడ్లు నిర్మించుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అయితే వారిలో కొందరు మాత్రమే జీవనోపాధి కోసం సొంతంగా వ్యాపారం చేసుకుంటున్నారని, అత్యధిక శాతం మంది ఇతరులకు కిరాయిలు చెల్లిస్తూ వ్యాపారం చేసుకుంటున్నారని కంటోన్మెంట్ బోర్డు అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. పైగా జూబ్లీ బస్టేషన్‌లో లక్షల రూపాయల అడ్వాన్స్‌లు, వేలాది రూపాయిలు కిరాయిలు చెల్లించి వ్యాపారం చేసుకుంటున్న తమకు కంటోన్మెంట్ స్థలంలో అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారి నుంచి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఇటీవలి కాలంలో ఫిర్యాదులు అధికం కావడంతో కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారని సమాచారం. కంటోన్మెంట్ స్థలాన్ని ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారిని తొలగించాలని, షెడ్లను కూల్చివేయాలంటూ జూబ్లీబస్టేషన్, పరిసరాల్లోని వ్యాపారులు కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులకు పదే పదే విజ్ఞప్తి చేశారు. ఈ అక్రమ వ్యాపారుల వలన ట్రాఫిక్ సమస్య కూడా ఉత్పన్నమవుతోందన్న ఫిర్యాదులు కూడా అందాయి.

కాగా ఈ కంటోన్మెంట్ స్థలానికి ఆనుకుని ఉన్న కంటోన్మెంట్ (పికెట్) పార్కులో నెలకొల్పిన దివంగత ప్రధాని వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఈనెల 17వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రానున్నారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు 'కంటోన్మెంట్ స్థలంలో ఆక్రమణల' కూల్చివేతలకు అనువుగా మలచుకున్నారన్న ప్రచారం జరుగుతోంది. సాక్షాత్తూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి హాజరవుతున్నందున, ఆక్రమణల గురించి తెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందోనన్న కోణంలో బోర్డు అధికారులు తర్జనభర్జనలు పడ్డారని, అనంతరమే కూల్చివేతలపై కఠిన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

కాగా ఇన్నేళ్లూ కంటోన్మెంట్ స్థలాన్ని ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారి వద్ద నుంచి కిరాయిలు, మామూళ్లు వసూలు చేసిన వారిని గుర్తించాలని, వారిపై చర్యలు తీసుకోవాలని మారేడుపల్లి పోలీసులకు కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఫిర్యాదు చేశారు.

ప్రజా ప్రతినిధులను ఆశ్రయిస్తున్న బాధితులు

ఇదిలా ఉండగా ఏళ్ల తరబడి జీవనోపాధి పొందుతున్న తమను అర్థాంతరంగా కంటోన్మెంట్ బోర్డు అధికారులు వీధిన పడేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఎవరికీ కిరాయిలు, మామూళ్లు చెల్లించడం లేదని, సొంతంగా వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నామని వారు పేర్కొంటున్నారు. తమ దుకాణాలను నేలమట్టం చేయడం వలన తమ జీవితాలు రోడ్డున పడ్డాయని, తమకు న్యాయం చేకూర్చాలంటూ వారు స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితర ప్రజాప్రతినిధులను కలిసి మొర పెట్టుకుంటున్నారు.





జూబ్లీబస్‌స్టేషన్‌ను ఆనుకుని ఉన్న కంటోన్మెంట్ (సీ) స్థలంలో ఆక్రమణలను నేలమట్టం చేస్తున్న దృశ్యం (ఫైల్)

అన్నపూర్ణ సొసైటీ భూ వివాదంపై నిజానిజాలు తేల్చాలి: కార్పొరేటర్ సునీత



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ మేకల సునీత

మల్కాజిగిరి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గౌతంనగర్ డివిజన్‌లోని అన్నపూర్ణ సొసైటీ భూవివాదంపై నిజానిజాలు నిగ్గుతేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ అన్నారు. గురువారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ సొసైటీలో జరుగుతున్న భూవివాదాలకు సంబంధించి పలు అంశాలను లేవనెత్తారు. అన్నపూర్ణ సొసైటీ లే అవుట్ ప్రకారం ఎనిమిది ఎకరాలు మాత్రమే ఉండాలని, అయితే ప్రస్తుతం పది ఎకరాలుగా ఎలా మారిందని ప్రశ్నించారు. ఇందుకు సొసైటీ సభ్యులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే సహకారంతో డిజిటల్ సర్వే చేయిస్తే నిజానిజాలు బయటకు వస్తాయన్నారు. కార్యక్రమంలో విజయ వినాయక ఆలయ మాజీ చైర్మన్ నర్సింగరావు, రామాంజనేయ నగర్ కాలనీ అధ్యక్షుడు రాజేష్, రెబ్బ వాసు, దేవి తదితరులు పాల్గొన్నారు.